# నేడు మార్కాపురానికి
# జనసేన అధినేత రాక





**మార్కాపురం ఆర్.సి ఇన్చార్జి పెన్ పవర్ జూలై 3**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇవాళ ప్రకాశం జిల్లాలోని మార్కాపురం నియోజకవర్గం నరసింహపురం గ్రామంలో పర్యటించనున్నారు. జల్ జీవన్ మిషన్ లో భాగంగా 1290 కోట్ల రూపాయలతో చేపట్టనున్న తాగునీటి పథకానికి ఆయన శంకుస్థాపన చేయనున్నారు.జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో ఈ ప్రాజెక్టు ముఖ్యమైన మైలురాయిగా భావిస్తున్నారు.సుమారు పది లక్షల మందికి తాగునీరు అందేలా ప్రభుత్వం ప్రణాళికతో ఈ ప్రాజెక్టు ను ప్రారంభిస్తోంది.

సభకు రాష్ట్ర మంత్రులు, బీజేపీ, జనసేన నేతలు

ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్‌తోపాటు రాష్ట్ర దేవదాయ శాఖ, ప్రకాశం జిల్లా ఇన్చార్జి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి,మంత్రులు గొట్టిపాటి రవికుమార్, స్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డి, జనసేన రాష్ట్ర నాయకులు, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులు,బీజేపీ, జనసేన నేతలు కూడా పాల్గొంటున్నారు. పాలక ఎన్డీఏ కూటమిలోని ముఖ్య నేతలు ఈ వేడుకకు హాజరుకావడం ఈ కార్యక్రమం ప్రాధాన్యతను చూపిస్తుంది.

ఈ కార్యక్రమం అనంతరం వారు ఈ ప్రాజెక్టు యొక్క ప్రాధాన్యతను హైలైట్ చేస్తూ ప్రజలకు వివరించనున్నారు.

బహిరంగ సభలో పవన్ ప్రసంగం...

శంకుస్థాపన అనంతరం జరిగే బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ ప్రసంగించనున్నారు. రాష్ట్ర అభివృద్ధి,పెట్టుబడులు, గ్రామాల అభివృద్ధి, ఉపాధి అవకాశాలపై ఆయన తన అభిప్రాయాలను పంచుకునే అవకాశం ఉంది. తాగునీటి అవసరాలు తీర్చే విశిష్ట ప్రణాళికగా రూపొందిన ఈ ప్రాజెక్టు ద్వారా ఎన్నో ఏళ్లగా ఎదురుచూస్తున్న సమస్య తీరనుంది. ఈ కార్యక్రమం పవన్ రాజకీయ ప్రాధాన్యతను పెంచే దిశగా కూడా సాగనుంది.

**భారీ ఏర్పాట్లు..:** ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాక సందర్భంగా మార్కాపురం లో భారీ ఎత్తున ఏర్పాట్లు జరిగాయి. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తోపాటు నియోజకవర్గ జనసేన ఇన్చార్జి కాశీనాథ్ సారథ్యంలో పట్టణంతోపాటు నరసింహపురం గ్రామంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. సభను విజయవంతంగా నిర్వహించేందుకు జన సమీకరణ కోసం పట్టణ, ఆయా మండలాలు, గ్రామాల ముఖ్య నాయకులు, కార్యకర్తలకు బాధ్యతలను అప్పగించారు.ఎన్నికల అనంతరం ప్రజల మౌలిక వసతుల కల్పనలో భాగంగా శంకుస్థాపన కు ఉప ముఖ్యమంత్రి మార్కాపురం నియోజకవర్గానికి మొదటిసారిగా వస్తున్నడంతో నియోజకవర్గం వ్యాప్తంగా పండగ వాతావరణం నెలకొంది.

పెన్ పవర్
ప్రకాశం

# రాష్ట్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వ గట్టి కృషి


## రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడి





**పొదిలి, పెన్ పవర్, జులై 3**

రాష్ట్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం గట్టి కృషి చేస్తుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పారు గురువారం నాడు మండలంలోని వేలూరు గ్రామంలో నిర్మించనున్న విద్యుత్ సబ్ స్టేషన్ కు ఆయన శంకుస్థాపన జరిపారు ఈ సందర్భంగా మంత్రి రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు రాష్ట్రంలో ఎక్క డా విద్యుత్ సరఫరా లో ఎటువంటి అంతరాయం లేకుండా ఉండేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు రైతాంగానికి ఒకేసారి పది గంటలు విద్యుత్ సరఫరా జరిపే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఆయన చెప్పారు అదేవిధంగా గృహాల కు కూడా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందించాలన్నదే తమ ప్రధాన ధ్యేయమని రవికుమార్ చెప్పారు సూర్య ఘర్ పథకం ద్వారా ప్రతి నియోజకవర్గంలో పదివేల ఇళ్లకు పైగా సోలార్ విద్యుత్ ఏర్పాటు చేయాలనేది కూడా ప్రభుత్వ లక్ష్యమన్నారు ఈ అవకాశాన్ని అర్హులైన వారందరూ సద్వినియోగపరుచుకోవాలని మంత్రి రవికుమార్ కోరారు ముందుగా కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి రవి కుమార్, శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి లను పొదిలి ఏఎంసీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంస, రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్ కుమార్ పుష్పగోచం అందజేసి సాదరంగా స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

## రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం



**పొదిలి, పెన్ పవర్, జులై 3**

ప్రజా సంక్షేమమే రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పారు గురువారం నాడు మండలంలోని వేలూరు గ్రామంలో నూతన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన జరిపేందుకు ఆయన విచ్చేశారు ఈ సందర్భంగా మంత్రి రవికుమార్ వేలూరు గ్రామంలో జరిగిన సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి రవికుమార్, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆ గ్రామంలోని ఇంటింటికి వెళ్లి, ప్రజల తో మాట్లాడి వారి కష్టానష్టాలను తెలుసుకున్నారు అలాగే రాష్ట్రంలోనే చంద్రబాబు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను గ్రామస్తులకు అందజేశారు ప్రజలకు అన్ని విధాల సుపరిపాలన అందించాలనే ధ్యేయంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని మంత్రి రవికుమార్ చెప్పారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పచ్చావ పేరయ్య మృతి పట్ల సంతాపం తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర, ఇరిగినేని, దారపనేని, గుర్రం.

**పామూరు, పెన్ పవర్, జూలై 3**



కనిగిరి నియోజక వర్గం పామూరు మండలం మోపాడు గ్రామ తెలుగుదేశం సీనియర్ నాయకులు పచ్చావ పేరయ్య(72)మృతి పట్ల కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, ఇరిగినేని రవీంద్రబాబు, గుర్రం వెంకటేశ్వర్లు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పామూరు మండల రాజకీయాలలో పచ్చావ పేరయ్య 40 సంవత్సరాలు క్రియాశీలక పాత్ర పోషించారని కొనియాడారు. మోపాడు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మోరుబోయిన గిడ్డయ్య యాదవ్, దారపనేని సుబ్బారావు, పచ్చావ వెంకటేశ్వర్లు (బాబు) ఉప్పుగండ్ల లెనిన్, దేవరపు డాల్ మాల్యాద్రి, మోపాడు రిజర్వాయర్ సూపర్ వైస్ చైర్మన్ మోరు బోయిన నరసింహారావు, తెలజాల ప్రసాద్, మాధవ, గంగరాజు యాదవ్, మట్లి రాహుల్ యాదవ్, యర సింగ్ రాయుడు, మన్నెం ధనేంద్ర బాబు, గోనుగుంట ప్రభాకర్, తదితరులు సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు.

# కోవిలంపాడు పాఠశాలకు ఉపాధ్యాయుల కొరత

## ఎంఈఓ కు వినతి పత్రం అందజేసిన బాలకేశవరెడ్డి



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జులై 3**

మండలంలోని కోవిలంపాడు ఎంపియుపి పాఠశాలలో ఉపాధ్యాయుల కాళీ పోస్టులను భర్తీ చేయాలని కోవిలంపాడు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అమడసాని బాల కేశవరెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ బాల కాశయ్య ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ జె. ప్రసాద్ రావును కలిసి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల కొరత కారణంగా విద్యార్థులు బోధన పొందలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు కోవిలంపాడు పాఠశాలలో ఆరుగురు ఉపాధ్యాయులు ఉండగా ముగ్గురు ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లగా ప్రస్తుతం ముగ్గురు ఉపాధ్యాయులే ఉన్న కారణంగా విద్యా ప్రమాణాలు తగ్గిపోయే అవకాశాలు ఉన్నాయని అన్నారు పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను తక్షణమే భర్తీ చేసి విద్యార్థుల భవిష్యత్తును అభివృద్ధి పరిచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేసి సమస్యను పరిష్కరించుటకు కృషి చేస్తామని ఎంఈఓ జె ప్రసాద్ రావు తెలిపారని చెప్పారు వినతి పత్రం అందజేసిన వారిలో నీటి సంఘం అధ్యక్షులు దొనపాటి మోహన్ రెడ్డి, శ్రీ నారాయణస్వామి దేవస్థానం మాజీ కమిటీ సభ్యులు పాలపర్తి నారాయణరావు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# వెంగమాంబ సన్నిధిలో కాకొల్లు వారి మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు కాకర్ల, డాక్టర్ ఉగ్ర,మాజీ ఏఎంసి దారపనేని, భాష్యం రామకృష్ణ





**పామూరు, పెన్ పవర్, జూలై3**

జగన్మాత శ్రీ శ్రీ శ్రీ వెంగమాంబ అమ్మవారి బ్రహ్మోత్సవాల అనంతరం గురువారం అమ్మవారి 16 రోజుల పండుగ దేవస్థానం నిర్వాహకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మధువన్ గ్రూప్ ఆఫ్ హోటల్స్ అధినేత కాకొల్లు నాగేశ్వరరావు దంపతులు, కొండపనాయుడు, రాములమ్మ దంపతులు సారధ్యంలో దేవస్థానంలో భక్తులకు మహా అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారి 16 రోజులు పండుగ కార్యక్రమంలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు నరసింహారెడ్డి, ఉదయగిరి శాసనసభ్యులు, కాకర్ల సురేష్, మాజీ శాసనసభ్యులు కంభం విజయరామిరెడ్డి, కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, భాష్యం విద్యాసంస్థల అధినేత రామకృష్ణ, కృష్ణవేణి విద్యాసంస్థల అధినేత వీరేంద్రనాథ్ చౌదరి, ఒమేగా విద్యాసంస్థల అధినేత బైరెడ్డి జయరామిరెడ్డి, లక్ష్మీ బాలాజీ స్టోన్ క్రషర్ అధినేత వడ్లమూడి నాగేంద్ర, ఉదయగిరి టిడిపి నాయకులు చంద్ర ఉమామహేశ్వరరావు, మధుసూదన్ రావు, కామేపల్లి వెంకటరత్నం, పామూరు మండల టిడిపి నాయకులు గుర్రం వెంకటేశ్వర రావు, కొప్పల్లి సురేష్, కోనేరు చిన్న, శ్రీనివాసులు రెడ్డి, దారపనేని రాజేంద్రప్రసాద్, మిరియం సుబ్బరాయుడు, మట్లే రాహుల్ యాదవ్, యరశింగు రాయుడు కాకర్ల సాయి మిల్లు మహేష్ తదితరులు పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమం అనంతరం కాకొల్లు నాగేశ్వరరావు, దారపనేని చంద్రశేఖర్ , ఎమ్మెల్యేలు కాకర్ల సురేష్, డాక్టర్, భాష్యం రామకృష్ణ లకు దృశ్యాలతో సన్మానించి అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు.

# ఫ్లోరిడా క్రికెట్ లీగ్‌లో చంద్రశేఖర వర్మ కుటుంబ సభ్యులు







**సి ఎస్ పురం,పెన్ పవర్ జులై 3**

అమెరికా ఫ్లోరిడా నగరంలో జరుగుతున్న నాట్స్ మహాసభ సందర్భంగా ఏర్పాటుచేసిన క్రికెట్ లీగ్ పోటీలలో సినీ యాక్టర్ వెంకటేష్ టీం మ్యాచ్ కు మండల పరిధిలోని అంబవరం గ్రామంనకు చెందిన ముప్పాళ్ళ చంద్రశేఖర వర్మ ఉష కుటుంబ సభ్యులు, మ్యూజిక్ డైరెక్టర్ తమన్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తర అమెరికా తెలుగు సంఘం అధ్యక్షులు(నాట్స్) అధ్యక్షులు పాములపాటి మదన్మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించుచున్న నాట్స్ మహాసభల వేడుకలలో తెలుగువారి ఉత్సాహం, సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబిస్తూ వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో చక్కగా అలరించాయని, తెలుగు ప్రముఖులు సాంస్కృతిక కళాకారులు పలు తెలుగు సంఘాల నాయకులు ముఖ్య అతిథులుగా వచ్చిన వాళ్లంతా తెలుగు సంస్కృతి తెలుగు భాష పరిరక్షణపై ప్రత్యేకంగా ఆహ్వానించినట్లు తెలిపారు మహాసభల సందర్భంగా ఏర్పాటు చేసిన క్రికెట్ క్రీడల ద్వారా ప్రవాస భారతీయుల మధ్య స్నేహబంధాలు మరింత బలపడతాయని అన్నారు ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను అక్కడి తెలుగు సమాజంతో ఉత్సాహ భరితంగా మమేకమయ్యామని స్థానికంగా జరుగుతున్న క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలు తమకు మధుర జ్ఞాపకాలుగా నిలిచిపోతాయని తెలిపారు ఈ సందర్భంగా క్రికెట్ లీగ్ పోటీల్లో పాల్గొనిన చంద్రశేఖర వర్మ ను మండలంలోని పలువురు ప్రముఖులు, అభిమానులు అభినందిస్తూ ఆనందం వ్యక్తం చేశారు.

# రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడికి అభినందనలు

**ఉమ్మడిశెట్టి శ్రీను.**

**భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు**






**పామూరు, పెన్ పవర్, జూలై3**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికైన, పోకల వంశీ నాగేంద్ర మాధవ్ మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ఉమ్మడిశెట్టి శ్రీను పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీకి కొత్త రథసారథిగా ఎన్నికైన పోకల వంశీ నాగేంద్ర మాధవ్ పార్టీ పటిష్టతకు, కార్యకర్తల మనోభావాలను గుర్తుఎరిగి పనిచేస్తారని ఆశభావం వ్యక్తం చేశారు. పామూరు మండలంలో రోజు రోజుకు భారతీయ జనతా పార్టీ అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతూవుందని, ఇది శుభపరిణామమని ఉమ్మడిశెట్టి శ్రీను అన్నారు.

# పాలుట్లలో మళ్ళీ పెద్దపులి దాడి

## జవరుసగా మూడవసారి పులిదాడి ఆవుకు తీవ్రగాయాలు

## జఅటవీశాఖ చర్యలు ఎక్కడ అంటు గిరిజనుల ఆగ్రహం





**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెనపవర్ జులై 2**

నల్లమల అటవీప్రాంతంలోని పాలుట్ల గిరిజన గుడేం గిరిజన ప్రజలకు పెద్దపులి భయం కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది. యర్రగొండపాలెం మండలం పాలుట్ల గిరిజన గూడెంలో మరోసారి పెద్ద పులి దాడి చేసింది,పొలంలో ఆవు మేత మేస్తుండగా పెద్దపులి దాడి చేయడంతో ఆవు తీవ్ర గాయాలతో తప్పించుకుంది.పొలంలో పని చేసుకుంటున్న రైతులు పెద్ద పులిని గమనించి గట్టిగా శబ్దాలు చేస్తూ కేకలు వేయడంతో అడవిలోకి పారిపోయింది. పెద్ద పులి గ్రామంలోని ఆవుల పై వరుసగా దాడులు చేస్తుండటంతో పాలుట్ల గ్రామస్తులు హడలిపోతున్నారు.ఏ క్షణాన గ్రామంలోకి జోరబడి ఎవరిప్రాణాలు బలికొంటుందోనని, బిక్కు బిక్కుమంటూజీవనం సాగిస్తున్నారు.ఇప్పటికి మూడు సార్లు పాలుట్ల గిరిజన గూడెంలో దాడి చేసి నాలుగు ఆవులను పెద్దపులి చంపేసిందని,అటవీశాఖ అధికారులు మాత్రం చర్యలు తీసుకునేందుకు మీనమేషాలు లెక్కిస్తూ కాలయాపన చేస్తున్నారని గిరిజనులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ఎదురెదురుగా వస్తున్న రెండు మోటార్ బైక్‌లు ఢీ

**ఒక వ్యక్తి స్వల్ప గాయాలు.**

**గాయపడిన వ్యక్తి గిద్దలూరు చెందిన శ్రీనివాసులుగా గుర్తింపు.**

**కొమరోలు పెన్ పవర్ జూలై 3**

కొమరోలు లోని పాత ఆంధ్ర బ్యాంకు ఎదురుగా ప్రధాన ఆర్ అండ్ బి రోడ్డుపై గురువారం ఎదురెదురుగా వస్తున్న రెండు మోటర్ బైక్లు అదుపుతప్పి ఒకదానిని ఒకటి ఢీకొన్నాయి. ఆ ప్రమాదంలో ఒక బైక్ నడుపుతున్న గిద్దలూరు కు చెందిన శ్రీనివాసులు అనే వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి .గిద్దలూరు చెందిన శ్రీనివాసులు తన మోటార్ బైక్ పై తన వ్యక్తిగత అవసరాల నిమిత్తం కొమరోలు వచ్చారు. కాగా పనులు ముగించుకొని తిరిగి గిద్దలూరు కి వెళ్లే ప్రయత్నంలో కొమరోలు లోని పాత ఆంధ్ర బ్యాంకు ఎదురుగా, ఎదురుగా వస్తున్న మరో మోటార్ బైక్ అదుపుతప్పి శ్రీనివాసులు మోటార్ బైక్ ను ఢీకొన్నది. ఆ ప్రమాదంలో శ్రీనివాసులు కాలుకు స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు శ్రీనివాసులను ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు.



# హరిహర వీరమల్లు చిత్రం ట్రైలర్ విడుదల







**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 03**

జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నటిస్తున్న హరిహర వీరమల్లు చిత్రం ట్రైలర్ ను గురువారం రవిశంకర్ గ్రూప్ అధినేత, ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ నాయకులు కంది రవిశంకర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా అభిమానుల సమక్షంలో రవిశంకర్ కేక్ కట్ చేసారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కళ్యాణ్ ముత్యాల, కృష్ణ పెన్నా ప్రాంతీయ కమిటీ సభ్యురాలు బొందిల శ్రీదేవి,ఒంగోలు నగర జనసేన పార్టీ ఉపాధ్యక్షులు పిల్లి రాజేష్, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శులు పల్ల ప్రమీల, దండే అనిల్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు కాసాని వాసు,తిరుమలశెట్టి నాగేంద్ర, ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శులు గోవింద్ కోమలి, మనోజ్ రాయల్,జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శులు సుంకర కళ్యాణి,తన్నీరు ఉష మరియు నగర కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, వీర మహిళలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పొదిలిలో అట్టహాసంగా జరుగుతున్న సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం





**పొదిలి, పెన్ పవర్, జులై 3**

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం పొదిలిలో కూడా అట్టహాసంగా జరుగుతోంది తెలుగుదేశం పార్టీ నాయకులు పట్టణంలోని వివిధ వార్డుల్లో ఇంటింటికి తిరిగి, రాష్ట్రంలోని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను అందజేస్తున్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్ర అభివృద్ధి గణనీయంగా జరుగుతుందని వారు కరపత్రాల ద్వారా తెలియజేస్తున్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ముల్లా గౌస్ బాషా, షేక్ యాసిన్, షేక్ జిలాని, షేక్ షాహిద్, ఎస్ మదార్ వలి, షేక్ మహబూబ్ బాషా, ముల్లా రబ్బాని, వీరి శెట్టి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## “ప్రతీ ఇంటికి మంచినీటి కుళాయి”

ప్రారంభించిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల





**గిద్దలూరు పెన్ పవర్ జులై 3**

గిద్దలూరు మండలం, తిమ్మాపురం సర్పంచ్ పసుపుల మల్లీశ్వరయ్య ఆధ్వర్యంలో గ్రామంలోని బీసీ కాలనీలో మంచినీటి బోరు ద్వారా ప్రతీ ఇంటికి కుళాయి ద్వారా మంచినీరు అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. మొదటగా మంచినీటి బోరుకు పూజలు నిర్వహించి మోటారు స్విచ్ ఆన్ చేశారు, అనంతరం ప్రతీ ఇంటికి నీరు అందించే కుళాయిలను ప్రారంభించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలకు ఏ సమస్య వచ్చిన వెంటనే వాటిని పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు, మహిళలు పాల్గోన్నారు.

## అయ్యవారిపల్లె ప్రాథమిక పాఠశాలలో చిన్నారికి పుట్టినరోజు వేడుకలు

చిన్నారితో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపిన ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు.





**కొమరోలు పెన్ పవర్ జూలై 3**

కొమరోలు మండలం అయ్యవారిపల్లె లోని మండల ప్రాథమిక పాఠశాలలో ఒకటవ చదువుతున్న ఏ .యశస్విని అనే చిన్నారికి గురువారం పుట్టినరోజు వేడుకలను చిన్నారి తల్లిదండ్రుల సహకారంతో నిర్వహించి ఇతర పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు అయ్యవారిపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఆదర్శంగా నిలిచారు. అయ్యవారిపల్లె మండల ప్రాథమిక పాఠశాలలో 13 మంది బాలురు, 14 మంది బాలికలు విద్యాభ్యాసం చేస్తున్నారు .ఆ పాఠశాలలో షేక్ రహమత్ బాషా ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తుండగా , ఇటీవల ఆ పాఠశాలకు బదిలీపై వచ్చిన షేక్ మొహమ్మద్ రఫీ సహోపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. కాగా గురువారం ఆ పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతున్న ఏ యశస్విని అనే చిన్నారి పుట్టినరోజు వేడుకలను పాఠశాల నిర్వహించుకునేందుకు ఉత్సాహం చూపింది. ఆ మేరకు ఆ చిన్నారి తండ్రి, ఆ పాఠశాల స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ అల్లూరయ్య చిన్నారి యశస్విని గురువారం ఉదయం పాఠశాలకు తీసుకొచ్చారు. ప్రధానోపాధ్యాయులు రహమత్ బాషా, సహోపాధ్యాయులు మహమ్మద్ రఫీ ,చిన్నారి తండ్రి అల్లూరయ్య చిన్నారితో కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆ పాఠశాలలో చదువుతున్న తోటి బాల బాలికలు కూడా కరతాళ ధ్వనాలు చేస్తూ యశస్వినికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఒకటో తరగతి చదువుతున్న చిన్నారికి పాఠశాలలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం పట్ల ఆ గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు, హర్షం వ్యక్తం చేస్తూ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులను అభినందించారు. ఆ కార్యక్రమంలో చిన్నారి యశస్విని తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. అయ్యవారిపల్లె లోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల వలె మండలం మండలంలోని ఇతర పాఠశాలల్లో కూడా తల్లిదండ్రులను ప్రోత్సహించి విద్యార్థుల పుట్టిన రోజు వేడుకలను పాఠశాలలో నిర్వహిస్తూ విద్యార్థులను ఉత్సాహపరచాలని పలువురు కోరుతున్నారు.

## పొగాకు రైతులకు బాసటగా ఎమ్మెల్యే ముత్తుముల

రైతుల నుంచి పొగాకు కొనుగోలు చేయాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి

ప్రభుత్వం పొగాకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటానని రైతులకు ఎమ్మెల్యే హామీ



**గిద్దలూరు పెన్ పవర్ జులై 3**

గిద్దలూరు నియోజకవర్గలోని పొగాకు రైతులకు బాసటగా గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి నిలిచారు. నియోజకవర్గంలోని రైతులు ఎమ్మెల్యే ని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం నాడు కలిసి తాము పండించిన పొగాకు బేళ్ళకు కొనుగోలు లేక ఇబ్బందులు పడుచున్నామని తెలుపగా, వెంటనే ఎమ్మెల్యే అశోక్ రెడ్డి సంబంధిత వ్యవసాయ శాఖ మంత్రి గారి దృష్టికి, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు , ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నియోజకవర్గంలోని రైతులు పండించిన నల్లబర్లీ పొగాకు తెల్లబర్లీ పొగాకు బేళ్ళను కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలుపగా పొగాకు పండించిన రైతుల వివరాలు పంపాలని తెలియచేయగా, ఎమ్మెల్యే పొగాకు రైతుల వివరాలు అందచేయాలనీ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. పొగాకు రైతుల వివరాలను మంత్రి కిపంపించి పొగాకు కొనుగోలు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.



# కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాల సంక్షేమం

### పొదిలి ఏఎంసీ చైర్మన్ ఇమాంస స్పష్టం



**పొదిలి, పెన్ పవర్, జులై 3**

రాష్ట్రం లోని కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో అన్ని వర్గాల సంక్షేమం జరుగుతుందని పొదిలి మార్కెటింగ్ కమిటీ చైర్మన్, ప్రముఖ ఆర్ఎంపి వైద్యులు సయ్యద్ ఇమాంస చెప్పారు గురువారం నాడు పట్టణంలోని పదవ వార్డులో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు సుపరిపాలన మొదటి అడుగు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇమాంస మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధి గణనీయంగా జరుగుతుందన్నారు అలాగే ఆయన ఆ వార్డు లోని ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి రాకతో రాష్ట్రం ప్రగతి బాట

### గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి

### ఇంటింటికి తిరుగుతూ ఏడాది పాలనలో ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించిన ఎమ్మెల్యే

**గిద్దలూరు పెన్ పవర్ జులై 3**

వైకాపా ఐదేళ్ల పాలనలో అధోగతి పాలైన రాష్ట్రం.. కూటమి పాలనతో తిరిగి ప్రగతి బాట పట్టిందని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు" కార్యక్రమంలో భాగంగా గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి గురువారం గిద్దలూరు మండల నాయకులతో కలిసి మండలంలోని తిమ్మాపురం గ్రామంలో పర్యటించారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరిస్తూ, ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల కరపత్రాలను ప్రజలకు అందచేశారు. తమ ఇళ్లకు వస్తున్న ఎమ్మెల్యే కు మహిళలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏడాది కాలంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు నియోజకవర్గ వ్యాప్తంగా సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలోనే ప్రజల మన్ననలను చూరగొందని అన్నారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం పింఛన్ల పెంపు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం తదితర పథకాలను





అమలు చేసిందన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో దోచుకోవడం, దాచుకోవడం తప్ప ప్రజలకు ఏమీ చేయలేదన్నారు. ఏడాది కాలంగా నియోజకవర్గంలోని గ్రామాల్లో, వార్డుల్లో డ్రైన్లు, తాగునీటి సమస్యను మెరుగుపర్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రజల నుండి వచ్చిన సమస్యలను దశల వారీ పరిష్కారానికి చర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, గ్రామ సర్పంచ్ పసుపుల మల్లీశ్వరయ్య, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, మాజీ సర్పంచ్ పెద్దయ్య, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, క్లస్టర్, యూనిట్, బూత్, ఇంచార్జ్ లు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన కాశీనాథ్







**మార్కాపురం రూరల్ పెన్ పవర్ జులై 3**

నేడు జనసేన అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శుక్రవారం ప్రకాశం జిల్లా మార్కాపురం లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా మార్కాపురం పట్టణం శ్రీ పోలేరమ్మతల్లి ఆలయ సమీపంలో బహిరంగ సభకు ఏర్పాటు చేశారు. ఈ సభా వేదికను జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ పరిశీలించారు. పవన్ కళ్యాణ్ బహిరంగ సభలో సుమారు పదివేల మంది పైగా ప్రజలు పాల్గొంటారని ఆయన తెలిపారు. సభకు వచ్చే వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టామని ఆయన అన్నారు. టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొని పవన్ పర్యటన ను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# మార్కాపురం అభివృద్ధి పై స్పష్టమైన పవన్ కళ్యాణ్ వైఖరి వెల్లడించాలి

### సమస్యల నిలయంగా పశ్చిమ ప్రకాశం -ఈ ప్రాంతం పై జాలి వద్దు అభివృద్ధి కావాలి

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు సయ్యద్ జావీద్ అన్వర్



**మార్కాపురం రూరల్ పెన్ పవర్ జులై 3**

వెనుకబడ్డ పశ్చిమ ప్రకాశం లో దశాబ్దాల కాలం నుండి అనేక సమస్యలు వెంటాడుతున్నాయని,ఈ ప్రాంత ప్రజలను ప్రభుత్వాలు కేవలం రాజకీయాల కోసమే వాడుకుంటున్నారే తప్ప వారి అభివృద్ధికి ఏ మాత్రం తోడ్పాటు అందించడం లేదని, దీనిపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మార్కాపురం పర్యటన నేపథ్యంలో ఈ ప్రాంత అభివృద్ధి పై స్పష్టమైన వైఖరి తెలపాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు,మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జి సయ్యద్ జావీద్ అన్వర్ గురువారం న ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు సయ్యద్ జావీద్ అన్వర్ మాట్లాడుతూ మార్కాపురం అలుగు రోడ్డు నుండి ఒంగోలు కు వెళ్ళు వై జంక్షన్ రహదారి,తర్లుపాడు కు వెళ్ళు రోడ్లు పూర్తిగా గుంతల మయం అయి నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా,అధికారులు, నాయకులు రోడ్డు వేసిన పాపాన పోలేదని తెలిపారు..ఈ రోడ్ల పై మీరు ప్రయాణిస్తే ఆ రోడ్లు వేయడానికి మోక్షం అయినా కలుగుతుందని తెలిపారు..మార్కాపురం నుంచి జిల్లా కేంద్రమైన ఒంగోలుకు వెళ్లాలంటే వంద కిలోమీటర్లు ప్రయాణం చేయవలసి వస్తుందని తెలిపారు..ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మార్కాపురం కేంద్రం గా మార్కాపురం జిల్లా ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎంతయినా ఉందని తెలిపారు.ప్రముఖ పుణ్య క్షేత్రము శ్రీశైలం వెళ్ళుటకు మార్కాపురం నుండి రైల్వే కనెక్టివిటీ ట్రాక్,ప్రయాణికుల సౌకర్యార్థం మార్కాపురం రైల్వే స్టేషన్ ను స్మార్ట్ రైల్వే స్టేషను గా గుర్తించి నిధులు విడుదల చేయాలనీ కోరారు.దొనకొండ యందు విమానాశ్రయం ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత ప్రజలకు ప్రయాణాలు సులభతరం అవుతాయని తెలిపారు.పశ్చిమ ప్రకాశం ప్రజల చిరకాల వాంఛ వెలుగొండ ప్రాజెక్టు తక్షణమే పూర్తి చేసే విధంగా చొరవ చూపి నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీని విడుదల చేయాలన్నారు..మార్కాపురం పట్టణం లో త్రాగు నీటి సమస్య పై శాశ్వత పరిష్కారం కొరకు మార్కాపురం చెరువు ను ప్రత్యేక నిధులతో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ గా మార్చాలని పేర్కొన్నారు..వైద్య పరంగా వెనుక పడిన పశ్చిమ ప్రకాశం కొరకు మార్కాపురం కేంద్రంగా ఉన్న మెడికల్ కాలేజీని తక్షణమే!పూర్తి చేయుటకు చర్యలు చేపట్టాలన్నారు..విద్య పరంగా మార్కాపురం కేంద్రంగా ప్రభుత్వ కళాశాల,యూనివర్సిటీ ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎంతయినా ఉందన్నారు..నిరుద్యోగం, కూలీల వలసలు ఎక్కువగా ఉన్న పశ్చిమ ప్రకాశం అభివృద్ధి కొరకు మార్కాపురం కేంద్రంగా ఒక పరిశ్రమను ఏర్పాటు చేస్తే వలసల సమస్య తీరుతుందని తెలిపారు.లక్ష జనాభా గల మార్కాపురం లోని మున్సిపాలిటీ నీ ఫస్ట్ గ్రేడ్ మున్సిపాలిటీ గా ఆప్ గ్రేడ్ చెయ్యాలని కోరారు..చెరువు కట్ట పై రోడ్లను వెడల్పు చేసి డివైడర్ల ను సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ను ఏర్పాటు చెయ్యాలని కోరారు..ఈ సమస్యలన్ని పరిష్కారం పై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పష్టమైన వైఖరి వెల్లడించి పశ్చిమ ప్రకాశం అభివృద్ధికి తోడ్పాటు అందించాలని సయ్యద్ జావీద్ అన్వర్ డిమాండ్ చేశారు.

# ప్రజల నిర్ణయానికి వ్యతిరేకంగా ఇండోసోల్ సోలార్



**దర్శి జూలై 3 పెన్ పవర్ :**

కైపు వెంకటకృష్ణా రెడ్డి రాష్ట్ర అసంఘటిత కార్మికుల మరియు ఉద్యోగుల చైర్మన్, దర్శి నియోజకవర్గం సమన్వయకర్త కరేడు రైతులది బతుకు పోరాటం. ఊరిని చంపి పరిశ్రమ పెడతాం అంటే చూస్తూ ఊరుకునేది లేదు. కరేడు భూములు జోలికొస్తే రైతుల పక్షాన ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం.సోలార్ ప్లాంట్ కి వ్యతిరేకంగా నెల్లూరు జిల్లా కరేడు గ్రామ రైతులు చేస్తున్న ఉద్యమానికి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుంది. పచ్చటి పొలాల్లో ప్రజా అభిప్రాయం సేకరించకుండా భూ సేకరణకు నోటిఫికేషన్ ఇవ్వడం దుర్మార్గం. ఇది కూటమి ప్రభుత్వ నియంత పోకడకు నిదర్శనం. ప్రజల నిర్ణయానికి వ్యతిరేకంగా ఇండోసోల్ సోలార్ కంపెనీకి 8458 ఎకరాలు దారాదత్తం చేస్తామనడం ద్రోహం. మూడు పంటలు పండే పచ్చటి పొలాల్లో పరిశ్రమ వద్దనే రైతుల గోడు వినలేదు. ఇండోసోల్ కంపెనీకి అదనంగా భూములు కేటాయించి, ఊరినే ఖాళీ చేయించాలని చూస్తున్నారు. శాంతియుత ఉద్యమం చేసే కరేడు గ్రామ ప్రజలను నిర్బంధించడాన్ని, అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం. కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం. వెంటనే భూసేకరణకు ఇచ్చిన నోటిఫిషన్ ను రద్దు చేయండి. సోలార్ ప్లాంట్ ఏర్పాటుపై కరేడు గ్రామ ప్రజల అభిప్రాయాన్ని తీసుకోండి. గ్రామ సభలు నిర్వహించండి. రైతుల డిమాండ్లపై సానుకూలంగా స్పందించండి. పరిశ్రమల ఏర్పాటుకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం కాదు..అలా అని రైతుల శవాల మీద అక్రమంగా భూసేకరణ చేయాలని చూస్తే మాత్రం సహించేది లేదు.

# వార్డుల్లో ఉత్సాహంగా సాగుతున్న సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాల పంపిణీ

### ఇంటింటికి వెళ్లి ప్రజలకు కరపత్రాలు పంచి పెడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందిస్తున్న సుపరిపాలనను వివరిస్తున్న వార్డు మెంబర్లు టిడిపి కార్యకర్తలు.





**కొమరోలు పెన్ పవర్ జూలై 3**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తొలి ఏడాది పాలన దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని ముద్రించిన సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాల పంపిణీ కార్యక్రమం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఉత్సాహంగా కొనసాగుతున్నది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి తొలి ఏడాది విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను దశలవారీగా నెరవేరుస్తున్న విషయాలను ,రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని వివరిస్తూ సుపరిపాలనలో తొలి అడుగు అనే పేరుతో కరపత్రాలు ముద్రించి నియోజకవర్గాలకు సరఫరా చేసింది .గిద్దలూరు నియోజకవర్గానికి అందిన కరపత్రాలను గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి మండలాల వారీగా విభజించి మండలాలకు సరఫరా చేశారు. ఆ మేరకు కొమరోలు మండలానికి సంబంధించిన కరపత్రాలు కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముత్తుముల సంజీవరెడ్డి కి చేరాయి. ఆ మేరకు ఆయన గ్రామ పంచాయతీల వారీగా కరపత్రాలను విభజించి గ్రామపంచాయతీలోని తెలుగుదేశం పార్టీ బాధ్యులకు పంపిణీ చేశారు. వాటిని ఈనెల రెండవ తేదీ నుంచి ఇంటింటికి వెళ్లి పంపిణీ చేస్తూ కూటమి ప్రభుత్వ అమలు చేస్తున్న ప్రజా సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి సూపర్ సిక్స్ హామీల అమలు తదితర అంశాలను ప్రజలకు వివరించాలని, అంతేకాక కూటమి ప్రభుత్వ తొలి ఏడాది పాలనపై ప్రజల అభిప్రాయాలను కూడా తెలుసుకోవాలని ,మండల, గ్రామ పంచాయతీ, వార్డుల బాధ్యులకు వివరించారు. ఆ మేరకు గ్రామపంచాయతీలో 2వ తేదీ నుంచి ఇంటింటికి కరపత్రాలు పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది. కొమరోలు గ్రామపంచాయతీలో ముత్తుముల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ బుధవారం చురుకుగా ఉత్సాహంగా సాగింది .కాగా గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాలతో ,కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముత్తుముల సంజీవరెడ్డి నేతృత్వంలో గురువారం నుంచి కొమరోలు వార్డ్ మెంబర్ షేక్ సుభాని, బావా పురం గ్రామ బాధ్యులు పాలుగుళ్ళ మల్లికార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కార్యకర్తలు కరపత్రాలను కొమరోలు పంచాయతీలోని కొమరోలు బావాపురం గ్రామాలలోని అన్ని వార్డులలో పంపిణీ చేస్తూ ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి ,సంక్షేమ పథకాలను వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. ఆ కార్యక్రమంలో కొమరోలు పట్టణ తెలుగు యువత నాయకులు నాయబ్ రసూల్ బిస్నీ భాష తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర -2047 లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేయాలి

### ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి

**గిద్దలూరు పెన్ పవర్ జులై 3**

స్వర్ణాంధ్ర విజన్ – 2047 పై గిద్దలూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. గురువారం నాడు గిద్దలూరు శాసన సభ్యుల కార్యాలయంలో జరిగిన ఈ సమీక్షలో స్వర్ణాంధ్ర యాక్షన్ ప్లాన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ, "స్వర్ణాంధ్ర – 2047" లక్ష్యాలను చేరుకోవడానికి ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. అన్ని రంగాల్లోనూ 15 శాతం వృద్ధి రేటును సాధించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని, దానిని చేరుకునేందుకు అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. నియోజకవర్గంలో పరిశ్రమలు, ఉద్యానవనాలు, వ్యవసాయం వంటి రంగాల్లో ఉన్న అవకాశాలను సమర్థవంతంగా వినియోగించుకుంటే, సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. పేదరికం లేని సమాజాన్ని నిర్మించడం సీఎం చంద్రబాబు నాయుడు పరిపాలన ధ్యేయమని గుర్తు చేసారు. ఆ దిశగా ప్రతి ఒక్కరు తమ వంతు పాత్రను నిర్వర్తించాలని ఆయన కోరారు.



# ఉచిత పశు వైద్య సేవలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### సహాయ సంచాలకులు సిహెచ్. లక్ష్మీ శైలజ

**కావలి పెన్ పవర్ (ఆర్ సి ఇంచార్జ్ ) జులై 3**



ప్రభుత్వ పథకాలపై జీవల పెంపకదారులు అవగాహన కలిగి ఉండాలని ఇటీవల కావలి సహాయ సంచాలకులుగా బాధ్యతలు చేపట్టిన సి. హెచ్ లక్ష్మి శైలజ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్ కే బి సి ఫామ్ నుండి సాధారణ బదిలీల్లో భాగంగా ఇటీవల కావలి పశుసంవర్ధక శాఖ ఏ.డి.గా బాధ్యతలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా గొర్రెల్లో డి వార్మింగ్ ప్రోగ్రామని స్టేట్ ప్రభుత్వం చేపట్టినట్లు తెలిపారు. అందులో భాగంగా కావలి, జలదంకి, మండలాల్లో ప్రతిరోజు గొర్రెలకి నట్టల నివారణ మందును తాపిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న కుక్కలకి ఫార్వో ఇన్ఫెక్షన్ ఎక్కువగా ఉందని వాటి నివారణ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కనుక కావలి మండల పరిధిలో ఉన్న పశు పోషకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# సుపరిపాలనలో బాబు ది కొత్త బెంచ్ మార్క్

## ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి.







**శ్రీ కాళహస్తి - పెన్ పవర్, జూలై 3**

సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో సుపరిపాలన అందించడం ద్వారా ఒక కొత్త బెంచ్ మార్క్ సెట్ చేసిందని శ్రీ కాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి స్పష్టం చేశారు. శ్రీ కాళహస్తి పట్టణంలోని 31,32వ వార్డ్, దర్గామిట్ట నందు గురువారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికీ తెలుగు దేశం కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల కాలంలో అందించిన సంక్షేమ పథకాల సమాచారాన్ని ప్రజలకు వివరించారు. పలువురు మహిళలతో మాట్లాడి పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాల అమలులో చిన్ని చిన్న సమస్యలు ఏవైనా ఉంటే వెంటనే పరిష్కరించి లబ్దిదారులకు సత్వర న్యాయం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సుపరిపాలనకు సంబంధించి సంక్షేమ పథకాల అమలులో కూటమి ప్రభుత్వం కొత్త బెంచ్ మార్క్ సృష్టించిందని బొజ్జల తెలిపారు. దేశంలోని ఏ రాష్ట్రంలోనూ అమలు చేయని విధంగా వేల కోట్ల రూపాయిలను ప్రజా సంక్షేమానికి ఖర్చు చేస్తున్నట్లు,అలాగే సంపద సృష్టించడం ద్వారా రాష్ట్ర అభివృద్ధి పథంలో నడిపించడం జరుగుతుందని వెల్లడించారు. శ్రీ కాళహస్తి నియోజకవర్గ పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లోనూ సీసీ రోడ్లుతో



పాటు తారు రోడ్లు కూడా నిర్మించామన్నారు. ఒక్క అవకాశం అంటూ అధికారం చేపట్టిన వైసీపీ ప్రభుత్వ చర్యలతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో 25 సంవత్సరాలు వెనక్కి పోయిందన్నారు. గత ప్రభుత్వ వేధింపులతో ఎందరో పెట్టుబడిదారులు తమ పరిశ్రమలను రాష్ట్రం నుంచి ఇతర రాష్ట్రాలకు తరిలించిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. సిఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యం లోని కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి ప్రధాన ఎజెండాగా పేదరికాన్ని పారద్రోలేలా మార్గదర్శకుల సహకారంతో పి-4ను అమలు చేస్తున్నామన్నారు. ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అన్నింటినీ అమలు చేస్తూ, మంచి ప్రభుత్వం అని పేరు తెచ్చుకున్న ప్రభుత్వం మాది అన్నారు. పెన్షన్ సొమ్ము పెంపు,తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి రూ.13 వేలు, డీఎస్సీ ద్వారా 16 వేల ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి పరీక్షలు, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ, గుంతలు లేని రోడ్లు నిర్మించామ న్నారు. ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు అందిస్తు ముందుకు వెళుతుందని బొజ్జల సుధీర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు అంకయ్య చౌదరి, శ్రీ కాళహస్తి పట్టణ అధ్యక్షుడు జి.విజయకుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్,కంఠ రమేష్,మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి షాకీర్ ఆలీ,వార్డ్ ఇంచార్జ పోలురు శ్రీ నివాసులు రెడ్డి,యూనిట్ ఇంచార్జ గాధిపాక గోపి, తిరుపతి పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు సుబ్బయ్య, మాజీ పాలకమండలి సభ్యుడు గుర్రప్ప శెట్టి, తదితర కూటమి నేతలు, మున్సిపల్ అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రథంపై ఊరేగిన ద్రౌపతి సమేత ధర్మరాజు






**కార్వేటినగరం/పెన్ పవర్/జూలై 03**

కార్వేటినగరంలో వెలసిన ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో మహాభారత ఉత్సవాలు గురువారం ఉదయం ఆలయంలో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి పుష్కరి నుండి తీర్థం తీసుకుని వచ్చి అభిషేక నిర్వహించారు. రాహుకాలం పూజలు కుంకుమార్చనలు నిర్వహించారు. మధ్యాహ్నం వెంకటేశ్వర ఆటో యూనియన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద భాగవతా దారిని రెడ్డమ్మ వారిచే హరికథలు నిర్వహించారు. రాత్రి వీధి నాటకం వెంకటేశ్వర నాట్య కళామండలి కిరణ్ కుమార్ వారిచే వీధి నాటకం నిర్వహించారు. ఆలయము చుట్టూ గ్రామం పూర్తిగా విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రవి యాదవ్, ప్రధాన కార్యదర్శి గౌతమ్ రాజు, ఉపాధ్యక్షులు రవి రెడ్డి, కోశాధికారి లక్ష్మీపతి మొదలియార్, ఉప కోశాధికారి సాయి రాయల్, ఉభయదారులుగా కరుణిక కులస్తులు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తుమ్మల రామిరెడ్డి అమ్మ ఉత్తర క్రియలకుహాజరైన మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి









**కావలిపెన్ పవర్ జులై 3**

కావలి పట్టణము 13వ వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు తుమ్మల రామిరెడ్డి వారి అమ్మ ఉత్తర కార్యక్రమం వారి స్వగృహమైన రాఘవేంద్ర నగర్ లోని జరిగినది. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మరియు కావలి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి హాజరై తుమ్మల నారాయణమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. అనంతరం కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పర్యవేక్షణా లోపమే సీపీఎం

**శ్రీకాళహస్తి - పెన్ పవర్, జూలై 3**



అధికారుల పర్యవేక్షణా లోపం కారణంగానే ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలు చోటుచేసుకుంటున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య విమర్శించారు. గురువారం ఉదయం జెర్రి పడిన ఉప్మా తిని అస్వస్థకు గురై స్థానిక ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బీసీ ఉమెన్స్ హాస్టల్ ఇంటర్ విద్యార్థినులను సీపీఎం నేతలు పరామర్శించారు. జరిగిన సంఘటనపై ఆరా తీశారు. అనంతరం పుల్లయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మెనూని మార్చిందే కానీ, అధికారుల తీరును కాదని విమర్శించారు. సంక్షేమ హాస్టళ్లు, ప్రభుత్వ పాఠశాలల్లోని మధ్యాహ్న భోజనాన్ని రోజుకో అధికారి తనిఖీ చేయాల్సి ఉన్నా, ఆ దిశగా ఎవరూ అడుగులు వేయడం లేదని మండిపడ్డారు. పది రోజుల కిందట బీసీ బాలుర హాస్టల్లో విషాహారం తిని 16 మంది విద్యార్థులు అస్వస్థకు గురయ్యారనీ, నాలుగు రోజుల కిందట జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో ఉడకని వెజిటబుల్ బిర్యానీ తినలేక విద్యార్థులు అర్థాకలితో అలమటించిన సంఘటనలు చేసుకున్నాయని గుర్తు చేశారు. ఆ రెండింటిని మరువకనే మరో బీసీ హాస్టల్లో జెర్రీ పడిన ఉప్మాను విద్యార్థినులకు అందజేయడం దురదృష్టకరమన్నారు. ఇదంతా ఉన్నతాధికారుల పర్యవేక్షణా లోపం కారణంగానే జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తిలోని సంక్షేమ హాస్టలన్నిటినీ దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తున్నట్లు స్థానిక శాసనసభ్యులు సుధీర్ రెడ్డి గొప్పలు చెప్పుకుంటున్నారనీ, జరుగుతున్న సంఘటనలకు ఆయన సమాధానం చెప్పాలని నిలదీశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి సంక్షేమ హాస్టళ్లు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందజేసే భోజన నాణ్యత మెరుగ్గా ఉండేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సిపిఎం శ్రీకాళహస్తి ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి, పెనగడం గురవయ్య, వేణు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ కక్ష దారులు అన్ని శాఖల అధికారులు ఉపయోగించుకోవాలని తెలిపిన 12వ అదనపు జిల్లా జడ్జ్ శ్రీనివాస్ నాయక్





**శ్రీకాళహస్తి పెన్ పవర్, జులై 3 :**

రాబోవు శనివారం జూలై 5న జరిగే జాతీయ లోక్ అదాలత్ ను కచ్చిదారులు సద్వినియోగం చేసుకోవాలని శ్రీకాళహస్తి 12వ అదనపు జిల్లా జడ్జ్ శ్రీనివాస్ నాయక్ పోలీసులు ,న్యాయవాదుల సమావేశంలో తెలిపారు. అలాగే అన్ని శాఖ అధికారులకు పై కార్యక్రమం ఉపయోగించుకోవాలని ఆదేశాలు అందించారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ.... సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా జూలై 5వ తేదీ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న సివిల్ , క్రిమినల్, చెక్ బౌన్స్, బ్యాంకు శాఖలకు సంబంధించి ప్రీ లిటికేషన్ కేసులు.... తదితర కేసులు రాజీ చేసుకోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని కచ్చిదారులు సద్వినియం చేసుకోవాలని కోరారు. ఈ లోక్ అదాలత్ లో సమస్యలు పరిష్కరించుకుంటే సమస్య పూర్తి కావడంతో పాటు అఫీల్ చేసుకునే అవకాశం కూడా ఉండదని తెలిపారు. జూలై 5వ తేదీ ఉదయం 9 గంటల నుండి 5 గంటల వరకు జరిగే ఈ లోక్ అదాలత్ ద్వారా తమ సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు.

# నల్లపరెడ్డి హరనాథ్ రెడ్డి లోటు తీరనిది

## - 10వ వర్ధంతి సభలో వక్తలు





**గూడూరు,పెన్ పవర్,జూలై:3**

తిరుపతి జిల్లా కోట మండలంలో మాజీ సర్పంచ్, టీడీపీ నాయకుడు నల్లపరెడ్డి హరనాథ్ రెడ్డి 10వ వర్ధంతి ని గురువారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కుమారుడు వినోద్ కుమార్ రెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు పలగాటి భాస్కర్ రెడ్డి, అభిమానులు పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సాయిబాబా గుడిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. హరనాథ్ రెడ్డి సేవలు అపూర్వమని, ఆయన లేని లోటు తీరదని భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. సొసైటీ అధ్యక్షుడిగా రైతులకు, సర్పంచ్‌గా గ్రామానికి సేవలందించారని, ఎన్నో రాజకీయ నాయకులకు మార్గనిర్దేశకులయ్యారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మి ప్రసాద్, సుబ్రహ్మణ్యం, మర్రి పోలయ్య, బండి చిరంజీవి, పాల ఉమా మహేశ్వరరావు, శరన్ తదితరులు పాల్గొన్నారు.

# సిరిపురంలో ఎంపీడీవో శ్రీదేవి డోర్ టు డోర్ ప్రచారం

**కావలి పెన్‌పవర్ - (ఆర్సి ఇంచార్జ్) జులై 3**

గ్రామాల్లో గ్రీన్ అంబాసిడర్లు ప్రతి రోజు డోర్ టు డోర్ చెత్త సేకరించాల్సిందేనని కావలి ఎంపిడిఓ శ్రీదేవి స్పష్టం చేశారు. కావలి మండలం సిరిపురం, గ్రామాల గురువారం ఆమె తడి పొడి చెత్తపై డోర్ టు డోర్ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వచ్ఛ గ్రామాలే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగా తడి, పొడి చెత్తను ఇంటి నుంచే వేర్వేరుగా సేకరించాలని, ఈ చెత్త నుంచి సంపద తయారీ చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళుతున్నట్లు చెప్పారు. అనంతరం ఐ.వి.ఆర్.ఎస్ కాల్స్ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు విజయ్ కుమార్, గ్రీన్ అంబాసిడర్లు, సచివాలయం సిబ్బంది, పాల్గొన్నారు.



# బల్లవోలు గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు



ప్రస్తుత కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్ నాయకత్వంలో రాష్ట్రం కొత్త చరిత్ర సృష్టి స్తుందని తెలిపారు.

**గూడూరు,పెన్ పవర్, జూలై 3**

చిల్లకూరు మండలం బల్లవోలు గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్టీఆర్ భరోసా పింఛన్, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం వంటి పథకాల అమలుపై ప్రజల అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకం ప్రారంభమవుతుందని తెలిపారు. గ్రామస్థులు సునీల్ కుమార్ కు ఘన స్వాగతం పలికారు. 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ఆయన ప్రారంభించారు. చంద్రబాబు నాయుడు హయాంలోనే గ్రామ అభివృద్ధి సాధ్యమైందని,

పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

## నాయుడుపేటలోని మహాలక్ష్మి నగర్‌లో విద్యుత్ షాక్ తో వ్యక్తి దుర్మరణం



**నాయుడుపేట, పెన్ పవర్, జూలై 3**

నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని మహాలక్ష్మి నగర్ లో గురువారం జరుగునున్న తెలుగుదేశం పార్టీ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి షామి యానా సిద్ధం చేస్తూ విద్యుత్ షాక్ తగలడంతో కందుకూరి మునీశ్వర్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి ఇద్దరు ఆడపిల్లలు, భార్య ఉన్నారు.మహాలక్ష్మి నగర్ లో విద్యుత్తు లైను ప్రమాద భరితంగా ఉన్నాయని స్థానికులు అంటున్నారు.ప్రమాద భరితంగా ఉన్న విద్యుత్తు లైన్ లను మార్చాలని విద్యుత్ శాఖ అధికారులకు గ్రామస్తులు అనేకసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రమాదపరితంగా ఉన్న విద్యుత్ లైన్ ల కారణంగా ఓ వ్యక్తి అన్యాయంగా మృతి చెందాడని గ్రామస్తులు అంటున్నారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## మృతుడు మునీశ్వర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ





**నాయుడుపేట, పెన్ పవర్, జూలై 3**

నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని మహాలక్ష్మి నగర్ లో గురువారం తెలుగుదేశం పార్టీ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి షామియానా ఏర్పాటు చేస్తూ విద్యుత్ షాక్ తో మృతి చెందిన కందుకూరి మునీశ్వర్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు.విద్యుత్ షాక్ తో కందుకూరి మునీశ్వర్ మృతి చెందిన సమాచారాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ స్థానిక ప్రభుత్వాసుపత్రికి చేరుకుని మునీశ్వర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, మున్సిపల్ వైస్ చైర్మన్, నాయుడుపేట పట్టణ టిడిపి అధ్యక్షులు షేక్ రఫీ, శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు, పలువురు నాయకులు ఉన్నారు.

## తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం

### శ్రీహరి టూ వీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ మెకానిక్ డే

**సూళ్లూరుపేట, పెన్ పవర్, జూలై 3**

తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలో శ్రీహరి టూ వీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ మెకానిక్ డే సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి, మెకానిక్ ల ఐక్యత వర్ధిల్లాలి అంటు శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి దేవి ఆలయం నుండి సూళ్లూరుపేట ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. మధ్యాహ్నం ఆర్టీసీ బస్టాండ్ వద్ద 300 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించామని తెలియజేశారు. పై కార్యక్రమంలో సూళ్లూరుపేట లోని మెకానిక్ లు పాల్గొన్నారు.




## వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్తూరు జిల్లా పర్యటనకు సంబంధించి

# తిరుపతిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమీక్షా సమావేశం







**తిరుపతి/పెన్ పవర్/జూలై 03**

ఈ నెల 9వ తేదీన చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలంలోని మామిడి రైతులను పరామర్శించేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పర్యటించనున్న సందర్భంగా, ఈ పర్యటన ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈ సమీక్షా సమావేశం తిరుపతి నగరంలోని మాజీ మంత్రి శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కార్యాలయం నందు, ఉమ్మడి చిత్తూరు జిల్లా నియోజకవర్గ సమన్వయకర్తలు, ముఖ్య నాయకుల సమక్షంలో జరిగింది. పర్యటన సజావుగా సాగేందుకు అవసరమైన ఏర్పాట్లు, భద్రతా చర్యలు, ప్రజా సమావేశాలు మరియు రైతుల సమస్యలపై చర్చలు ఈ సమావేశంలో గంభీరంగా కొనసాగాయి. అధినేత పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా నాయకులు, కార్యకర్తలు సంపూర్ణంగా సంయుక్తంగా రావాలనికోరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వైఎస్ఆర్సిపి రీజినల్ కో-ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మాజీ టీటీడీ చైర్మన్ మరియు ఉమ్మడి చిత్తూరు జిల్లా పార్టీ అధ్యక్షులు భూమాన కరుణాకర్ రెడ్డి, మాజీ మంత్రి శ్రీమతి ఆర్కే రోజా , మాజీ డిప్యూటీ సీఎం నారాయణ స్వామి,ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం,జడ్పిటిసి శ్రీనివాసులు,చిత్తూరు జిల్లా ఎంపీ రెడ్డప్ప,మాజీ శాసనసభ్యుడు మధుసూదన్ రెడ్డి, రాజేష్ , సునీల్ ,వెంకట గౌడు ,భరత్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.



# ఉప్మాలో జెర్రి

# ముగ్గురు విద్యార్థినులకు అస్వస్థత





**శ్రీకాళహస్తి - పెన్ పవర్, జూలై 3**

బీసీ బాలుర హాస్టల్ ఫుడ్ పాయిజన్ ఘటన మరొక ముందే శ్రీకాళహస్తిలో మరో ఘటన చోటు చేసుకుంది. అల్పాహారంలో జెర్రి పడ్డ ఉప్మా తిని ముగ్గురు విద్యార్థినులు అస్వస్థతకు గురైన సంఘటన గురువారం పట్నంలోని బీసీ మహిళా హాస్టల్ లో చోటు చేసుకుంది. వివరాల్లకు పోతే.. స్థానిక బీసీ మహిళా వసతి గృహంలో సుమారు 65 మంది ఇంటర్, డిగ్రీ, పీజీ చదివే మహిళా విద్యార్థినులు ఉన్నారు. గురువారం అల్పాహారంలో భాగంగా వీరికి ఉప్మా వడ్డించారు. అయితే ఇంటర్ చదువుతున్న ముగ్గురు విద్యార్థినీల్లో ఒకరికి జెర్రీ తో కూడిన ఉప్మా వచ్చింది. దీంతో విద్యార్థినిలు ఒక్కసారిగా కేకలు వేయడంతో తోటి విద్యార్థులు కూడా విషయం తెలుసుకొని ఉప్మాను పారబోశారు. ఈ క్రమంలో మరో ప్రత్యామ్నాయ ఆహారం అందించకపోవడంతో అర్ధాకలితో వెళ్లిన ఇంటర్ విద్యార్థినిలు ప్రార్థన సమయంలో అస్వస్థకు గురై కింద పడిపోయారు. దీంతో వారిని స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ప్రస్తుతం వారి పరిస్థితి బాగానే ఉంది. సమాచారం అందుకున్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి విద్యార్థినులను పరామర్శించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అస్వస్థతకు గురైన విద్యార్థినులను మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి పరామర్శించారు. గోరుముద్ద పాయే.. జెర్రి ముద్ద వచ్చే అంటూ విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే హాస్టల్లో ఫుడ్ పాయిజన్ సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**పర్యవేక్షణా లోపమే: సీపీఎం**

అధికారుల పర్యవేక్షణా లోపం కారణంగానే ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలు చోటుచేసుకుంటున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య విమర్శించారు. గురువారం ఉదయం జెర్రి పడిన ఉప్మా తిని అస్వస్థకు గురై స్థానిక ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బీసీ ఉమెన్స్ హాస్టల్ ఇంటర్ విద్యార్థినులను సీపీఎం నేతలు పరామర్శించారు. జరిగిన సంఘటనపై ఆరా తీశారు. అనంతరం పుల్లయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మెనూని మార్చిందే కానీ, అధికారుల తీరును కాదని విమర్శించారు.



సంక్షేమ హాస్టళ్లు, ప్రభుత్వ పాఠశాలల్లోని మధ్యాహ్న భోజనాన్ని రోజుకో అధికారి తనిఖీ చేయాల్సి ఉన్నా, ఆ దిశగా ఎవరూ అడుగులు వేయడం లేదని మండిపడ్డారు. పది రోజుల కిందట బీసీ బాలుర హాస్టల్లో విషాహారం తిని 16 మంది విద్యార్థులు అస్వస్థకు గురయ్యారనీ, నాలుగు రోజుల కిందట జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో ఉడకని వెజిటబుల్ బిర్యానీ తినలేక విద్యార్థులు అర్థాకలితో అలమటించిన సంఘటనలు చేసుకున్నాయని గుర్తు చేశారు. ఆ రెండింటిని మరువకనే మరో బీసీ హాస్టల్లో జెర్రీ పడిన ఉప్మాను విద్యార్థినులకు అందజేయడం దురదృష్టకరమన్నారు. ఇదంతా ఉన్నతాధికారుల పర్యవేక్షణా లోపం కారణంగానే జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తిలోని సంక్షేమ హాస్టలన్నిటినీ దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తున్నట్లు స్థానిక శాసనసభ్యులు సుధీర్ రెడ్డి గొప్పలు చెప్పుకుంటున్నారనీ, జరుగుతున్న సంఘటనలకు ఆయన సమాధానం చెప్పాలని నిలదీశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి సంక్షేమ హాస్టళ్లు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందజేసే భోజన నాణ్యత మెరుగ్గా ఉండేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సిపిఎం శ్రీకాళహస్తి ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి, పెనగడం గురవయ్య, వేణు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు అభివృద్ధికి ఎమ్మెల్యే పాశిం దిశానిర్దేశం



**గూడూరు,పెన్ పవర్,జూలై 3**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూపొందించిన 2047 స్వర్ణాంధ్ర యాక్షన్ విజన్ ప్లాన్ కార్యక్రమంలో భాగంగా, గూడూరు నియోజకవర్గంలో కాన్స్టిట్యూన్సీ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ ఏర్పాటుకు తీసుకుంటున్న చర్యలపై స్థానిక వెలుగు కార్యాలయంలో కీలక సమావేశం జరిగినది. అధికారులతో కలిసి యూనిట్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ సబ్ కలెక్టర్ రాఘువేంద్ర మీనన్, డిఎస్పీ గీతా కుమారి తో కలిసి పాల్గొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి దిశగా తీసుకోవాల్సిన ప్రాధాన్యత చర్యలపై అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.

## చక్రవర్తి, అశోక్‌కు డాక్టరేట్ ప్రదానం



G. నిర్మల్ చక్రవర్తి



B. అశోక్ కుమార్

**కావలి పెన్ పవర్ (ఆర్సి ఇంచార్జ్) జులై 3**

స్థానిక విక్రమ సింహపురి యూనివర్సిటీ పీజీ సెంటర్, కావలి జంతుశాస్త్ర విభాగం నందు డాక్టర్ వేమూరి శైలజ ఆధ్వర్యంలో బి. అశోక్ మరియు జి.నిర్మల చక్రవర్తి డాక్టరేట్ పట్టా పొందారు. అశోక్ చిప్పలేరు వద్ద ఉన్న మడ అడవులు లోని చేపలు మరియు నీటి కాలుష్యం మీద పరిశోధన చేశారు. నిర్మలా చక్రవర్తి నెల్లూరు జిల్లా తీర ప్రాంతంలో లభించే అల్చిప్పలు యొక్క బయోడైవర్సిటీ మరియు వాటి కణజాలముల మీద కాలుష్య ప్రభావం మీద పరిశోధన చేశారు. ఈ పరిశోధనలు ఆక్వాకల్చర్ లో ఎంతో ఉపయోగపడతాయి అని డాక్టర్ శైలజ తెలిపారు.ఈ సందర్భంగా పి జి సెంటర్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు వీరికి అభినందనలు తెలిపారు.